ఈనాడు విశాఖపట్నం
మంగళవారం 24 జులై 2018



ఐఐఎం విశాఖలో ప్రవేశాలు పొందిన నూతన విద్యార్థులు

# పారిశ్రామికవేత్తలు కావడం నాయకత్వ లక్షణమే

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: పారిశ్రామికవేత్తలు కావడం నాయకత్వ లక్షణాల్లో ఒక భాగమేనని ఎంజీఆర్ పోస్‌నెట్ ఎండీ కొత్తపల్లి కిషోర్ పేర్కొన్నారు. ఐఐఎం విశాఖలో 2018-20 విద్యా సంవత్సరానికి సంబంధించి 105 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారు. వీరికి సోమవారం నుంచి తరగతులు ప్రారంభమయ్యాయి. తొలి సదస్సును పారిశ్రామికవేత్త కొత్తపల్లి కిషోర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఐఐటీ భువనేశ్వర్‌లో మేనేజ్‌మెంట్ కోర్సు చేసిన కిషోర్ తన కంపెనీ విజయ ప్రస్థానాన్ని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు కావాలని ఆయన ఆకాంక్షించారు. ఐఐఎం బెంగళూరు సీనియర్ ఆచార్యులు ఆచార్య బండి రాజేంద్ర మాట్లాడుతూ 20 రాష్ట్రాలకు చెందిన 105 మంది విద్యార్థులు ఐఐఎం విశాఖలో ప్రవేశాలు పొందారన్నారు. విద్యార్థులు అంకిత భావంతో చదువుకొని ఉన్నత స్థానాలు అందుకోవాలని ఐఐఎం విశాఖ సంచాలకులు ఆచార్య చంద్రశేఖర్ కోరారు. విద్యార్థులకు నియామక పత్రాలను అందించారు.




సమావేశంలో పాల్గొన్న ఐఐఎం సంచాలకులు ఆచార్య చంద్రశేఖర్ తదితరులు